# వార్త దినపత్రిక "ఓ బ్రాండ్"

## నూతన క్యాలెండర్ ఆవిష్కరణలో ఎంపీటీసీ నాలి శ్రీను,



జీలుగుమిల్లి, జనవరి-21, ప్రభాతవార్త: రెండు తెలుగు రాష్ట్రాలలో వార్త దినపత్రిక అప్పుడు ఇప్పుడు కూడా "ఒక బ్రాండ్" అని మండలంలోని పి అంకంపాలెం ఎంపీటీసీ, యాదవ సంఘం నియోజవర్గ అధ్యక్షులు నాలి శ్రీను అన్నారు. బుధవారం పి అంకంపాలెంలో "వార్త నూతన క్యాలెండర్ -2026 ను యాదవ సంఘం నాయకులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం నాలి మాట్లాడుతూ వార్త దినపత్రికలో ప్రచురతమయ్యే రాజకీయ, వైజ్ఞానిక, ఎడిటోరియల్స్ వాస్తవాలను ప్రతిబింబిస్తాయని అన్నారు. రాజకీయ పార్టీలకు సంబంధం లేకుండా ఉన్నది ఉన్నది ఉన్నట్లు రాసే నిజమైన పత్రిక వార్త దినపత్రిక అని కొనియాడారు. రానున్న రోజుల్లో వార్తాపత్రిక మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి తెలుగు ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యాదవ సంఘం ఉపాధ్యక్షులు ముద్రగడ చిన్నారావు, పోలవరం ఏఎంసి డైరెక్టర్ జమ్మి కృష్ణ, మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు మాగంటి ధర్మరాజు (పైడిపాక), జగదీష్ పాల్గొన్నారు.

## విశిష్ట సంఖ్య నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయండి

### - వ్యవసాయ అధికారి ఉషాకుమారి



చాట్రాయి, జనవరి 21, ప్రభాతవార్త : విశిష్ట సంఖ్య నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని దీనివల్ల కలిగే ప్రయోజనాలను రైతులకు తెలియ చెప్పాలని వ్యవసాయ అధికారి ఉషాకుమారి చెప్పారు. చాట్రాయి మండలంలోని చిత్తపూరు రైతు సేవా కేంద్రాలను ఆమె పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి గ్రామంలో రైతులతో సమావేశం ఏర్పాటు చేసి విశిష్ట సంఖ్య అవశ్యకత గురించి రైతులకు తెలియ చెప్పాలని ఆయన అన్నారు. రాబోయే కాలంలో రైతులకు విశిష్ట సంఖ్య వల్ల ఎన్నో ప్రయోజనాలు రానున్నట్లు ఆయన చెప్పారు. ప్రభుత్వం నుండి రైతులు సబ్సిడీ పొందాలన్నా తప్పనిసరిగా విశిష్ట సంఖ్య నమోదు చేసుకుని ఉండాలని ఆయన వివరించారు. ప్రధానమంత్రి కిసాన్ యోజన పథకం, పంట సబ్సిడీలో, పంట నష్టపరిహారాలు, పంట బీమా, కిసాన్ క్రెడిట్ కార్డ్ ద్వారా రుణాలు పొందడం, ఎరువుల రాయితీ, ఎం ఎస్ పి రేటు లాభాలు పొందవచ్చు అని చెప్పారు. ఈ సందర్భంగా మండలంలో వివరాలను మండల వ్యవసాయ అధికారి శివ శంకర్ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రైతులు, వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేదలందరికి కార్పొరేట్ వైద్యం



చాట్రాయి, జనవరి 21,ప్రభాతవార్త పేదలందరికి కార్పొరేట్ వైద్యం అందించటమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని మంత్రి పార్థసారథి అన్నారు. చాట్రాయి మండలం, ఆరుగొలనుపేట గ్రామానికి చెందిన చింతలపాటి విజయలక్ష్మి మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం 2,01,460 రూపాయల విలువైన ఎల్. ఓ. సి ని వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు మెరుగైన వైద్యం అందించాలని లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందని చెప్పారు. మండల పార్టీ అధ్యక్షుడు ఇజ్జిగాని వెంకటేశ్వరరావు మరియు ప్రధాన కార్యదర్శి తెల్లూరి శేఖర్ పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాయకర్



మొగల్తూరుజనవరి 21(ప్రభాతవార్త )కూటమి ప్రభుత్వం ప్రజల మౌలిక సదుపాయాల అభివృద్ధికి అత్యున్నత ప్రథమ ప్రాధాన్యత కల్పిస్తోందని నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ అన్నారు. బుధవారం మొగల్తూరు మండలం కోమటి తిప్ప గ్రామంలో మెగా కన్స్ట్రక్షన్ వారిచే నిర్మించబడుతున్న ఓవర్ హెడ్ సర్వీస్ రిజర్వాయర్ (ఓహెచవతీతీచసచవతీతీచర్) మరియు పైప్ లైన్ పనుల నిర్మాణానికి నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ శంకుస్థాపన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలని లక్ష్యంతో ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రజల సహకారంతో నియోజకవర్గాన్ని సమగ్ర అభివృద్ధి దిశగా తీసుకువెళ్లడమే తమ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పులపర్తి సూర్యనారాయణ, మొగల్తూరు మండల జనసేన పార్టీ అధ్యక్షుడు కొల్లాటి గోపికృష్ణ, మాజీ ఎంపీపీ సత్తినేని మోహన్ రావు, మొగల్తూరు మండల సర్పంచులు చాంబర్ మాజీ అధ్యక్షులు, కోమటితిప్ప మాజీ సర్పంచ్ పైడి రత్నంరాజు, బాలం దాసు, కొల్లాటి ధనమూర్తి, వట్టిపోలు సతీష్ తోపాటు జనసేన, టిడిపి, బిజెపి నాయకులు, జన సైనికులు, వీర మహిళలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భారీ వాహనాల రాకతో మొగల్తూరు లో షార్ట్ సర్క్యూట్




జనవరి 21(ప్రభాత వార్త)మొగల్తూరు మేజర్ పంచాయతీలో ప్రధాన రహదారి లాకు వద్ద నుండి గాంధీ బొమ్మ సెంటర్ మీదుగా పాతకాలవ సెంటర్ వరకు ఉన్నా రహదారి వెడల్పు తగ్గించి ఎత్తు పెంచి నిర్మాణం చేపట్టడంతో భారీ వాహనాలు రాకతో ఒకవైపు ట్రాఫిక్ సమస్య మరోవైపు నిత్యం కరెంట్ వినియోగదారులు ఇబ్బందులకు గురవుతున్నారు బుధవారం ఉదయం 10:30 ప్రాంతంలో భారీ వాహనం సామర్థ్యం మించి అధికలోడుతో మొగల్తూరు కెనాల్ రోడ్ లోకి ప్రవేశించింది లోడ్ అధిక భారంతో కరెంటు తీగలు తాకడంతో షార్ట్ సర్క్యూట్ సంభవించింది ఎవరికి ఏ విధమైన ప్రమాదం జరగలేదు విధుల్లో భాగంగా వెంటనే స్పందించిన లైన్ మాన్ నాగబాబు సమస్యను పరిష్కరించి భారీ వాహనాన్ని దారి మళ్లించారు. ఇకనైనా ట్రాఫిక్ పోలీస్ వారు స్పందించి భారీ వాహనాలకు ప్రవేశం లేదని అవగాహన బోర్డులు నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు.

## తపాలా శాఖ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు.

తణుకు -జనవరి 21( ప్రభాతవార్త ఈనెల 26న తణుకు ప్రధాన తపాలా కార్యాలయంలో గణతంత్ర దినోత్సవాలు నిర్వహిస్తున్న సందర్భంగా వ్యాసరచన పోటీలను నిర్వహిస్తున్నట్లు పోస్టు మాస్టర్, తణుకు పోస్టల్ రిక్రియేషన్ క్లబ్ అధ్యక్షుడు చిట్టా వెంకటసుబ్బారావు తెలిపారు. భారత గణతంత్ర రాజ్యంలో తపాలా శాఖ పాత్ర అనే అంశంపై తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో వ్యాసరచన చేయాలన్నారు. పోస్ట్ కార్డు, ఇన్ ల్యాండ్ లెటర్, ఎన్వలప్ ల పై రాసి ఈనెల 24వ తేదీ లోగా అందేలా పంపించాలని కోరారు. విజేతలకు ఈ నెల 26న ఉదయం జరిగే కార్యక్రమంలో బహుమతులు అందజేస్తామని తెలిపారు.

## డోర్ డెలివరీలో ఏజెంట్ స్థాయిలో ప్రథమ స్థానం



తణుకు- జనవరి 21 (ప్రభాత వార్త):డిసెంబర్ 20 నుండి జనవరి 19 వరకు ఏపీఎస్ ఆర్టీసీ సంస్థ ప్రతిష్టాత్మకం గా నిర్వహించిన కార్గో డోర్ డెలివరీ మాసోత్సవాలలో రీజియన్ స్థాయి లో డీపీటి ఓ ఆఫీస్ ఇచ్చిన డిపో స్థాయి టార్గెట్స్ సాధించడం లో తణుకు డిపో 5986 డోర్ డెలివరీ లు బుక్ చేసి ప్రథమ స్థానం సాధించిందని డిపో మేనేజర్ సప్పా గిరిదర్ కుమార్ తెలిపారు. తణుకు డిపో వరసగా మూడవ సారి ప్రథమ స్థానం సాధించడం చాలా సంతోషకరం అన్నారు. అత్యధిక డి డి లు బుక్ చేయడానికి విస్తృత ప్రచారం, తణుకు కార్గో కస్టమర్స్, డిపో సిబ్బంది సహకారం ముఖ్యం గా కార్గో డి ఎం ఈ లాల్, కార్గో సిబ్బంది నిరంతర కృషే కారణం అన్నారు. స్పాన్సర్ సహకారం తో వారం వారం నిర్వహించిన లక్కీ డీప్, డీపీటి ఓ వరప్రసాద్ నిరంతర పర్యవేక్షణ వలన ఇది సాధ్యమయ్యిందని అన్నారు. తణుకు టార్గెట్ 3007 అయితే 199 శాతం గ్రోత్ తో 5986 బుకింగ్స్ చేశామని ఇందుకు సహకరించిన అందరికి అభినందనలు తెలిపారు.

## 90 శాతం ఓటు హక్కును వినియోగించుకుంటున్న దివ్యాంగులు




భీమవరం జనవరి 21 ప్రభాతవార్త :ఓటు వినియోగం అందరి హక్కు అని, దివ్యాంగులుగా ఓటు హక్కు వినియోగించుకోవడం ద్వారా ప్రభుత్వ పథకాలు లభిస్తాయని, దివ్యాంగులుగా ఓటు హక్కుని 90 శాతం వినియోగించుకుంటున్నారని భీమవరం ఎలక్షన్ సీనియర్ ప్రతినిధి మద్దాల వెంకటరావు, విఆర్వో అడవి శ్యామ్, జి యాకోబు అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక, రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ నాగరాణి ఆదేశాల మేరకు జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని దివ్యాంగులతో ర్యాలీ ప్రతిజ్ఞ నిర్వహించారు. వారు మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం దివ్యాంగుల ఓటుకు ప్రత్యేక సౌకర్యాలు కల్పిస్తున్నారని అన్నారు. కార్యక్రమ కన్వీనర్ చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ ఈనెల 25వ తేదీ వరకు ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని, విద్యార్థులకు ఓటు విలువ ఓటు నమోదు పై వ్యచరచన వక్తృత్వ పోటీలను నిర్వహిస్తామని, అవగాహన ర్యాలీలు చేపడుతున్నామన్నారు. అనంతరం ఓటు నమోదు ఫారాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో దివ్యంగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు మద్దాల శ్రీనివాస్, ప్రతినిధులు సింహాచలం, దుర్గాభవాని, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## హమాలీ బకాయి విడుదల చేయాలి




కుక్కునూరు, జనవరి-21, ప్రభాతవార్త: జిసిసి హమాలీలకు జూన్ నెల నుండి డిసెంబర్ నెల వరకు పెండింగ్ ఉన్న బకాయి వేతనాలు విడుదల చేయాలని సిఐటియు మండల కన్వీనర్ యార్నం సాయికిరణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు బుధవారం కుక్కునూరు లో జి సి సి హమాలీల బకాయి వేతనాలు విడుదల చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో జిసిసి కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా సాయికిరణ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సరుకుల పంపిణీ కోసం సమాజానికి సేవచేస్తున్న హమాలి కార్మికులు చాలి చాలని కూలి రేట్లు వలన కుటుంబ పోషణ గడవక తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కుక్కునూరు జిసిసి పాయింట్ పరిధిలో 14 మంది హమాలీలు బకాయి వేతనాలు తక్షణమే అందచేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో హమాలీలు కారం రమేష్, తిరోజుల సురేష్, నెరబోయిన సాయిరాం,లాడే వెంకట్రావు, సోడే వెంకటేష్, లక్ష్మణ్, కాకా కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## తణుకు శాసనసభ్యునిచే పరామర్శ.



అత్తిలి- జనవరి 21( ప్రభాత వార్త) అత్తిలి మండలం ఉనికిలి, మంచిలి గ్రామాలలో ఇటీవల మృతి చెందిన తెలుగుదేశం పార్టీకి చెందిన వారి గృహాలకు తణుకు శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ వెళ్లి పరామర్శించారు. మంచిలి గ్రామంలో గ్రామ తెలుగుదేశం నాయకుడు శీతాల శ్రీనివాస్ తల్లి మృతిచెందగా ఎమ్మెల్యే రాధాకృష్ణ పరామర్శించారు. ఉనికిలి గ్రామంలో వట్టికూటి మోహన్రావు తండ్రి కోయదొర, కొల్లా లక్ష్మీనారాయణ తల్లి, బొల్లింపల్లి చలమయ్య, చుండూరి పురుషోత్తం మృతి చెందగా కుటుంబ సభ్యులను పరామర్శించారు. మండల టిడిపి అధ్యక్షుడు పోలిశెట్టి చందు, కొరిపల్లి హరి, శిరగాని నాగేశ్వరరావు, దాసం బాబ్జి , చేకూరి శ్రీనివాస్, బొక్కా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతం కోసం రాష్ట్ర కమిటీలు.


అత్తిలి -జనవరి 21( ప్రభాతవార్త):పార్టీ బలోపేతమే లక్ష్యంగా ఏర్పాటుచేయనున్న కమిటీలు రాష్ట్రంలో తణుకు అసెంబ్లీ రోల్ మోడల్ అయ్యేలా కృషిచేయాలని వైఎస్సార్సీపీ స్టేట్ ఆర్గనైజేషన్ యాక్టివిటీ కార్యదర్శి కసిరెడ్డి వజ్ర భాస్కరరెడ్డి అన్నారు. తణుకు నియోజకవర్గంలోని అత్తిలి లో నిర్వహించిన విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ కమిటీలు, ఆ తరువాత నిర్వహించే రచ్చబండ కార్యక్రమాలు పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్రెడ్డి ఆలోచనలేనని నాయకులు, కార్యకర్తలు అంతా పట్టుదలతో పనిచేయాలని సూచించారు. పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్రెడ్డిని ముఖ్యమంత్రిని చేయడమే లక్ష్యంగా పార్టీ క్యాడర్ పనిచేయాలని వైఎస్సార్సీపీ నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు ముదునూరి మురళీకృష్ణంరాజు అన్నారు, అత్తిలి లో నిర్వహించిన పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీని బలోపేతం చేసే క్రమంలో పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్రెడ్డి తీసుకుంటున్న నిర్ణయాలను, ఆలోచనలను ఆవిష్కరించేందుకు పార్టీ క్యాడర్ అంతా కృషిచేయాలని మాజీ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. పార్టీ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని వైఎస్ జగన్మోహన్రెడ్డి ఆదేశాల మేరకు వజ్ర భాస్కరరెడ్డి రాష్ట్రం అంతా తిరుగుతూ పార్టీ కమిటీల ఏర్పాటులో కీలకంగా పనిచేస్తున్నారని స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో పార్టీ కమిటీలుగా ఏర్పడిన వారి పనితీరును నేరుగా పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి జగన్ చూస్తారని అన్నారు. గ్రామాల్లో నిర్వహించే రచ్చబండ కార్యక్రమాల్లో సమస్యలపై తీర్మానాలు చేసి వాటిని పరిష్కరించే దిశగా పనిచేయాలని సూచించారు. అందరూ పార్టీ బలోపేతం ఒకేఒక్క లక్ష్యంగా పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అత్తిలి మండల వైసిపీ అధ్యక్షుడు పైబోయిన సత్యనారాయణ, ఇరగవరం మండల అధ్యక్షుడు కొప్పిశెట్టి దుర్గాప్రసాద్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ హబీబుద్దీన్, అత్తిలి గ్రామ సర్పంచ్ గంటా విజేత, లీగల్సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి వెలగల సాయిబాబారెడ్డి, అత్తిలి మండల మహిళాధ్యక్షురాలు కాకర్ల విశాలాక్షి, రంభ సూరిబాబు పాల్గొన్నారు.

## 12వ పిఆర్సి ని వెంటనే ప్రకటించాలి

### ఎస్టియు జిల్లా అధ్యక్షులు సాయి వర్మ

కాళ్ళ జనవరి 21(ప్రభాతవార్త) :పెండింగ్ బకాయిలు చెల్లిస్తూ 12వ పిఆర్సి ని వెంటనే ప్రకటించాలి ఎస్టియు జిల్లా అధ్యక్షులు పి సాయి వర్మ కోరారు. మండలం లోని జక్కరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ పరీక్షలను పరీక్షలను వ్యతిరేకిస్తూ జాతీయ స్థాయిలో ఎస్టీయూ అనుబంధ సంస్థ ఏ ఐ ఎస్ టి ఎఫ్ ఆధ్వర్యంలో మొట్టమొదటిగా జాతీయస్థాయిలో ఢిల్లీలో ధర్నా నిర్వహించడం జరిగిందన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రధాన సంఘాలను ఏకం చేసుకుని ఫిబ్రవరి నెల 5 వతేదీన మరొకసారి దీనిపై ఉద్యమానికి శ్రీకారం చుట్టామన్నారు. డిఏ బకాయిలను సరెండర్ లీవ్ బకాయిలు, ఏపీ జి ఎల్ ఐ పి ఎఫ్ లోన్లు చెల్లించడానికి ఒక రోడ్డు మ్యాప్ ని విడుదల చేయాలని 12వ పిఆర్సి కమిటీని వెంటనే నియమించాలని డిమాండ్ చేశారు.

## ప్రేమ మధురం సినిమాలో కోటేశ్వరరావు ఎంపిక.



ఆగిరిపల్లి జనవరి 21 ప్రభాతవార్త :ప్రేమ మధురం చిత్రంలో విలన్ గా ఆగిరిపల్లి మండలం చొప్పరమెట్లకు చెందిన పల్లగాని కోటేశ్వరరావు ఎంపికయ్యారు బుధవారం హైదరాబాదులో నిర్వహించిన చిత్రం లోగోలో ఆయన పాల్గొన్నారు. కోటేశ్వరరావు సినిమాలో ఎంపిక అవడం పట్ల పలువురు ఆయన అభినందనలు తెలియజేశారు.

## భూ సంబంధిత రికార్డులను పారదర్శకంగా కచ్చితంగా నిర్వహించడమే ప్రభుత్వ లక్ష్యం



కాళ్ల జనవరి 21, (ప్రభాతవార్త) :పట్టాదారు పాస్ పుస్తకాలను భూ సంబంధిత రికార్డులను పారదర్శకంగా కచ్చితంగా నిర్వహించడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. మండలంలోని కోలనపల్లిలో భూ సంబంధిత సేవల అమలును పర్యవేక్షించేందుకు జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి క్షేత్రస్థాయిలో పర్యటించారు. సంబంధిత శాఖల అధికారులుతో మాట్లాడి పట్టాదారు పాసు పుస్తకాలకు సంబంధించి ఈ కేవైసీ పూర్తి చేయవలసిన రైతులు వివరాలను అడిగి తెలుసుకున్నారు. నమోదైన భూ విస్తీర్ణ ఖాతా నంబర్లు, యజమాని పేరు, ఆధార్ అనుసంధానం, తదితర అంశాలను పరిశీలించారు. రైతులు మధ్యవర్తులను ఎవర్ని ఆశ్రయించవద్దన్నారు. నేరుగా అధికారికంగా గ్రామ సచివాలయంలో మాత్రమే వివరాలను నమోదు చేయించుకోవాలన్నారు. నిర్ణీత గడువులోగా ఈకేవైసీ పూర్తిచేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సుందర్ సింగ్, సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# పశు ఆరోగ్య శిబిరాలుతో పాడి పశువులకు మరింత తోడ్పాటు



కైకలూరు జనవరి 21(ప్రభాతవార్త) :మారుమూల గ్రామీణ ప్రాంతాలలో ఏర్పాటు చేసే పశు ఆరోగ్య శిబిరాలతో పాడి పశువులకు మరింత తోడ్పాటు అవుతుందని ఏలూరు జిల్లా సంయుక్త సంచాలకులు (ప.సం.శా) డా. బి. ప్రసాద రావు తెలిపారు.కైకలూరు ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు (ప.సం.శా) డా. పి. ముస్తఫా ఖాన్ ఆధ్వర్యంలో ఆచవరం గ్రామంలో బుధవారం నిర్వహించిన పశు ఆరోగ్య శిబిరంలో 40 మంది రైతులకు చెందిన 48 పశువులకు వైద్యపరీక్షలు మరియు గర్భకోశ వ్యాధి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసారు. 180 మేకలు మరియు గొర్రెలకు జలగ మందు ఉచితంగా సరఫరాచేయడం జరిగింది. ఏలూరు జిల్లా సంయుక్త సంచాలకులు (ప.సం.శా) డా. బి. ప్రసాద రావు రైతులను ఉద్దేసించి మాట్లాడుతూ పశువైద్య శిబిరాలు పశువైద్య శిబిరాలు ఆంధ్ర రాష్టం మొత్తం ప్రతి పంచాయతీలో నిర్దేసించిన ప్రణాలికా ప్రకారం జనవరి 19 వ తారీఖు నుండి జనవరి 31 వ తారీఖు వరకు జరుగునని, కావున రైతులందరూ తమ గ్రామాలలో నిర్వహించినప్పుడు పూర్తిగా ఉపయోగించుకోవాలని కోరినారు. ఈ కార్యక్రమంలో పశువులకు గర్భకోశ వ్యాధినిరోధక శిబిరాలు నిర్వహించెదరని, పశువులకు మరియు వాటి దూడలకు ఏలికపాముల మందు, జలగపురుగు మందు, మేకలు మరియు గొర్రెలకు డీవర్మింగ్ మందులు ఉచితంగా సరఫరా చేసెదరని తెలిపినారు. ప్రతి నియోజకవర్గంలో రెండు సంచార పశు వైద్యశాలలు ఉన్నాయని కావున రైతులు వాటి ద్వారా కూడా పశు వైద్యం పొందవచ్చని తెలిపారు. అదేవిధంగా ప్రతి నియోజక వర్గంలో ఒక నియోజక వర్గ స్థాయి వ్యాధి నిర్ధారణ పరీక్షా కేంద్రం ఉందని వాటిద్వారా కూడా తమదగ్గరున్న అనారోగ్య పశువులకు వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవచ్చని తెలిపినారు. ఏలూరు డివిజన్ ఉప సంచాలకులు(ప.సం.శా) డా. టేకి గోవింద రాజు మాట్లాడుతూ నేటి దూడలే రేపటి పాడి పశువులు, కావున దూడల సంరక్షణ జాగ్రత్తగా చేసుకోవాలని, షెడ్యూల్ ప్రకారం వాటికి డీవర్మింగ్ మరియు వ్యాధి నిరోధక టీకాలు వేయించుకోవాలని ఆర్థికంగా బలపడాలని సూచించినారు. అదేవిధంగా లింగ నిర్ధారిత వీర్యమును ఉపయోగించుకొని 90% ఖచ్చితత్వంతో పెయ్యదూడలను పొంది తద్వారా పాడి ఉత్పత్తిని పెంచుకొని ఆర్థికముగా లబ్ధి పొందాలని కోరినారు. ఒక్కొక్క లింగ నిర్ధారిత వీర్యనాలిక ఖరీదు రూ. 675/- లని , అందులో ప్రభుత్వ సబ్సిడీ రూ.525/- పోగా రైతు లబ్దిదారుని వాటాగా రూ. 150/- చెల్లించవలసి ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో డా. నున్న ఫణీంద్ర బాబు, గోపాల మిత్ర వీరంజనేయులు మరియు ఇతర పశు సంవర్ధక శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## అగ్నిప్రమాదాలనిరోధనికి గట్టిచర్యలుతీసుకోవాలి:కలెక్టర్ నాగరాణి



భీమవరం జనవరి 21ప్రభాతవార్త :జిల్లాలో అగ్నిమాపక నిరోధాలకు గట్టి చర్యలు చేపట్టాలని, ఎక్కడ ముందు గుండు సామాగ్రి తయారీ జరగకూడదని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశించారు. భీమవరం కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అగ్నిమాపక శాఖపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలో మందు గుండు సామాగ్రి తయారీకి ఏ ఒక్కరికి అనుమతులు లేవని, ఎవరైనా తయారుచేసినట్లు తెలిస్తే సంబంధిత అధికారులపై కూడా చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అగ్నిమాపక నిరోధానికి ప్రతి నెల ఒక కళాశాలలో అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. అగ్నిమాపక శాఖ సేవలపై ప్రజలలో మంచి స్పందన కనిపించాలని, ఏదైనా డబ్బులు వసూలుకు పాల్పడినట్లు ఫిర్యాదులను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదన్నారు. జిల్లాలో ఏడు నియోజకవర్గాలకు ఏడు ఫైర్ ఇంజన్లు ఉన్నాయని, జిల్లాకు అదనంగా మరో రెండు కొత్త ఫైర్ ఇంజన్ లు మంజూరయ్యా అని తెలిపారు. వాటిలో ఒకటి భీమవరం, మరొకటి పాలకొల్లుకు కేటాయించడం జరుగుతుందని అన్నారు. పరిశ్రమలు, హాస్పిటల్స్, స్కూల్స్, పెట్రోల్ బంక్స్, వాణిజ్య సముదాయాలు, అపార్ట్మెంట్లో తదితర నిర్మాణాలకు అన్నింటికీ తప్పకుండా ఫైర్ సేఫ్టీ ఉండేలా చూడాలని ఆదేశించారు. ఫైర్ ఫైటింగ్ ఎక్విప్మెంట్ అంతా మంచి కండిషన్లో ఉంచుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అగ్నిమాపల శాఖ అధికారి బి.శ్రీనివాసరావు, ఏడు నియోజకవర్గాల సహాయ అగ్నిమాపక శాఖ అధికారులు పాల్గొన్నారు.

## గాంధీతత్వం, గాంధీ ఆశయాలపై జిల్లాస్థాయిలో వ్యాసరచన పోటీలు



భీమవరం జనవరి 21 ప్రభాతవార్త : జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి పురస్కరించుకుని జిల్లాస్థాయిలో కళాశాల, పాఠశాల విద్యార్థులకు గాంధీతత్వం, గాంధీ ఆశయాలపై వ్యాసరచన పోటీలను నిర్వహిస్తున్నామని కార్యక్రమ కన్వీనర్ చెరుకువాడ రంగసాయి తెలిపారు. బుధవారం నరసయ్య అగ్రహారంలో వర్ధంతి ఉత్సవాలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ముందుగా గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళిలర్పించారు. గత 39 ఏళ్లుగా గాంధీజీ జయంతి వర్ధంతి ఉత్సవాలను జాతీయ కుష్టువ్యాధి నివారణ వారోత్సవాలుగా నిర్వహిస్తున్నామన్నారు. పట్టణ ప్రముఖులు సుంకర కృష్ణ మాట్లాడుతూ గాంధీజీ త్యాగం అజరామమని అన్నారు. నిర్వహణ కమిటీ సభ్యులు అరసవల్లి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఈ పోటీలను జిల్లాస్థాయిలో ఆన్ లైన్ గాని పోస్టల్ లోగాని ఈనెల 28వ తేదీలోపుగా అందజేయాలని, 30వ తేదీన విజేతలకు బహుమతులను అందజేస్తామన్నారు. మరిన్ని వివరాలకు 94901 49289, 99123 22269 లకు సంప్రదించాలన్నారు. ఎస్ కె చాన్ భాషా, పి రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత బాలుడికి షేర్ అండ్ కేర్ సంస్థ ద్వారా ఆర్థిక సహాయం




ప్రభాత వార్త,కామవరపుకోట: మస్తిష్క పక్షవాతంతో బాధపడుతున్న దొండపూడికి చెందిన అబ్దుల్లా ఆసిఫ్ అనే ఆరు సంవత్సరాల బాలుడుకు షేర్ అండ్ కేర్ సంస్థ ద్వారా ఆర్థిక సహాయాన్ని అందజేసినట్లు సంస్థ సభ్యులు షేక్ ఇబ్రహీం తెలిపారు. కామవరపుకోటకు చెందిన తమ్మిశెట్టి రత్నగిరి, శ్రీదేవి (అమెరికా),డాక్టర్ తమ్మిశెట్టి సాయి రామ్, డాక్టర్.లలిత,తమ్మిశెట్టి.మోహన్,కృష్ణకుమారి, కొండపల్లి.వెంకటరమణ , సంధ్య వారి ఆధ్వర్యంలో షేర్ అండ్ కేర్ సంస్థ ద్వారా ఆపరేషన్ కు పెద్ద తిరుపతి కి వెళ్ళుటకు దారి ఖర్చులకు గాను 15 వేల రూపాయలను సహాయం అందజేసినట్లు తెలిపారు. బాధిత కుటుంబ సభ్యులు సంస్థ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు మల్ల రాజు, వంగల శ్రీను, కాలేశా తదితరులు పాల్గొన్నారు.

# గజవాహనంపై శోభనాచలుడు.



ఆగిరిపల్లి జనవరి 21 ప్రభాతవార్త. శ్రీశోభనాచల వ్యాఘ్ర లక్ష్మీ నరసింహ స్వామి మాఘమాస రథసప్తమి ఉత్సవాల్లో భాగంగా స్వామివారు మూడవరోజైన బుధవారం స్వామివారు గజ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారికి వేకువ ఝామనే సుప్రభాత సేవ, స్నసన, విశేష అలంకరణ, నిత్య పూజా కార్యక్రమాలు ఉదయం 10 గంటలకు సగర సంఘం ఆధ్వర్యంలో శాంతి కళ్యాణం నిర్వహించగా రాత్రి కియాదవ సంఘం ఆధ్వర్యంలో నిత్య కళ్యాణం గజవాహనోత్సవం అంగరంగ వైభవంగా మేళతాడాలతో విద్యుత్ దీపాలంకరణలతో నిర్వహించారు. ఈ కార్యక్రమాలు ఆలయ కార్య నిర్వహణ అధికారి సిహెచ్ సాయి పర్యవేక్షణలో ఆలయ ప్రధాన అర్చకులు వేదాంతం శేషబాబు, గుడిపూడి అనంత కృష్ణ లీల మనోహర్ ప్రసాద్ లు శాంతి కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## హ్యాండ్ రైటింగ్లో సత్తా చాటిన కైకలూరు విద్యార్థిని



కైకలూరు జనవరి 21 (ప్రభాతవార్త): అంగలూరు డైట్ కళాశాల వారు బుధవారం నిర్వహించిన ఉమ్మడి కృష్ణాజిల్లా జిల్లా స్థాయి రంగోత్సవ పోటీలలో హ్యాండ్ రైటింగ్ పోటీలు నిర్వహించడం జరిగింది. దీనికి ఉమ్మడి కృష్ణా జిల్లాలోని అన్ని స్కూల్స్ నుంచి చాలామంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. హ్యాండ్ రైటింగ్ ( హస్తలేఖన ) కైకలూరు మాత ఇంగ్లీష్ మీడియం స్కూలుకు చెందిన 8 వ తరగతి విద్యార్థిని బి సునీలశ్రీ ఉమ్మడి కృష్ణాజిల్లాలో ప్రథమ స్థానం పొంది ఈ నెల 23వ తారీఖున విజయవాడలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగింది.

